

స్వాగతం-సుస్వాగతం
తెలంగాణ రాష్ట్ర అవతరణ
దశాబ్ది ఉత్సవాలు
మంచిర్యాల జిల్లా
BRS
తెలంగాణ పోరాట యోధుడు, బంగారు తెలంగాణ స్వాప్నికుడు, ప్రజలకు పాలనను చేరువ చేసిన కార్యదక్షుడు మంచిర్యాల జిల్లాకు పురుడు పోసి, జిల్లా ఏర్పడ్డ తర్వాత తొలిసారిగా సమీకృత కలెక్టర్ భవన సముదాయాలను ప్రారంభించి, మంచిర్యాలలో జరిగే భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్నరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి మరియు సభకు హాజరవుతున్న రాష్ట్ర మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, శాసన మండలి సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు స్వాగతం.. సుస్వాగతం
• కాళేశ్వరం ప్రాజెక్టు నుండి 1658 కోట్లతో చెన్నూరు నియోజకవర్గంలోని దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందించే చెన్నూర్ ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన.
• మందమర్రి మండలంలో సుమారు 500 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన.
• మంచిర్యాల-అంతర్గాం మధ్య గోదావరి నదిపై 164 కోట్లతో నిర్మించే బ్రిడ్జి పనులకు శంకుస్థాపన.
• మంచిర్యా జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవం.
• మంచిర్యాల నియోజకవర్గం, హాజీపూర్ మండల పర్దాన్‌పల్లిలో 90 కోట్లతో ఎత్తిపోతల పథకం పనులకు శంఖుస్థాపన.
• మంచిర్యాల మెడికల్ కాలేజ్ మరియు హాస్పిటల్‌కు శంకుస్థాపన.
• మధ్యాహ్నం తరువాత బహిరంగ సభ
• రెండో విడత గొర్రెల పంపిణీ, కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గృహలక్ష్మి పథకాలను ప్రారంభిస్తారు.
బాల్క సుమన్
ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే, చెన్నూర్,
మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు
భారత రాష్ట్ర సమితి - మంచిర్యాల జిల్లా

# ఐఐఎంలో సీటు సాధించిన విద్యార్థినికి జియం అభినందన

<u>నస్పూర్, ప్రభాతవార్త</u>



ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం) జమ్మూకాశ్మీర్‌లో సీటు సాధించిన నస్పూర్ పట్టణానికి చెందిన కోడం వర్షిణిని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవ రెడ్డి, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కె.సురేందర్ రెడ్డిలు అభినంధించారు. గురువారం శ్రీరాంపూర్ జియం కార్యాలయంలో వర్షిణిని జియం శాలువాతో సత్కరించి, పూల మొక్క అందజేశారు. తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసుకురావాలని జియం సూచించారు. నస్పూర్ ప్రాంతంలో పదవ తరగతి వరకు చదువుకుని, హైదరాబాద్‌లో డిగ్రీ చేసిన కోడం వర్షిణి క్యాట్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా ఐఐఎం జమ్మూ కాశీమర్‌లో సీటు సాధించడం ఎంతో గొప్ప విషయమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదువులు కొనసాగిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. వర్షిణిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని చదువులు కొనసాగించాలని సూచించారు. ఐఐఎంలో కూడా వర్షిణి మంచి ప్రతిభ కనబర్చి ఉన్నత స్థానంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీవైపీఎంలు రాజేశ్వర్ రావు, రాజేష్, దేవేందర్ రెడ్డి, సీనియర్ పివో కాంతరావు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, టిబిజికెఎస్ ఏరియా కార్యదర్శి తొంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్

### - భైంసా సివిల్ కోర్టు న్యాయమూర్తి దేవేంద్రబాబు

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>

ముథోల్ మండలంలోని మచ్కల్ రాంటెక్ గ్రామాల్లో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా భైంసా సివిల్ కోర్టు న్యాయమూర్తి దేవేంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్ సత్వర సమస్యల పరిష్కారం కోసం ఉపయోగపడుతుందని అన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాల ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను సమర్థవంతంగా తగ్గించడంలో కేసులను సామరస్యంగా పరిష్కరించుకుని రాజీ చేసుకునే వేదికని అన్నారు. ఈనెల 10వ తేదిన భైంసా సివిల్ కోర్టు ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, క్షణికావేశంలో ఇరువర్గాల మధ్య ఏమైన వివాదాలు వున్నా కేసులను సామరస్యంగా ముగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు మాధవి, రఘువీర్, ఎస్సై కిరణ్ కుమార్, మచ్కల్ సర్పంచ్ అశ్విన్, మైసాజీ, రాంటెక్ సర్పంచ్ వత్సలబాయి, విడిసి సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# లిఫ్ట్ ఇరిగేషన్ ఏకగ్రీవ కార్యవర్గం ఎన్నిక

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>

యోగేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మెన్‌గా మామిడి గంగవ్వ ఏకగ్రీవ ఎన్నిక గురువారం రోజు జరిగింది. లోకేశ్వరం మండలంలోని ధర్మోరా, పంచగుడి, వాస్తాపూర్, వట్టోలి, మొహల, గ్రామాల లిఫ్ట్ ఇరిగేషన్ ఎన్నికలు గురువారం పంచగుడి గ్రామంలో ఎలక్షన్ ఆఫీసర్ మమత ఆధ్వర్యంలో జరిగాయి. ఐదు గ్రామాల ఆయకట్టు ఎన్నికలు గురువారం సభ్యులు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప అధ్యక్షులుగా దడిగే భోజన్న, కార్యదర్శిగా నర్సా రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా అజోభ పటేల్, అనసూయ భోజారెడ్డి, సాయరెడ్డి, డి.సాయరెడ్డి, సాయన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్బగా నూతన చైర్మెన్‌గా ఎన్నికైన మామిడి గంగవ్వ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో ఆయకట్టు చైర్మెన్‌గా ఎన్నుకున్న సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు ఎలాంటి నీటి ఇబ్బందులు తలెత్తకుండా తనవంతు కృషి చేస్తానని ఆయకట్టు గ్రామాల రైతుల పంటలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

<u>సారంగాపూర్, ప్రభాతవార్త :</u>



సారంగాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవంలో భాగంగా సారంగాపూర్, అడెల్లి, జాం, బీరవెల్లి, ధని, చించోలి(బి), చించోలి(ఎం), బోరిగాం, స్వర్ణ, వంజర్, తాండ్ర, కంకెట, యాకర్‌పల్లి, అలూర్, గ్రామాలలోని చెరువుల వద్ద గ్రామపంచఆయతీలు, నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో గురువారం చెరువుల పండుగ నిర్వహించారు. గ్రామంలో భాజా భజంత్రీలు మహిళలు మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చెరువుకట్టపై కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు జరిపారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్దరణతో మత్స్య సంపద భూగర్భ జలాలు పెరిగి పంటలు పండుతున్నాయని అన్నారు. ఆయా కార్యక్రమాలలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జాతరగా ఊరూరా చెరువుల పండుగ

<u>లోకేశ్వరం, ప్రభాతవార్త :</u>



లోకేశ్వరం మండలంలోని వివిధ గ్రామాలతోపాటు లోకేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఊరూరా చెరువుల పండుగ నిర్వహించడం జరిగింది. బోనాలు, బతుకమ్మలతో భాజా భజంత్రీలతో మహిళలు ఆటపాటలతో చెరువుల వద్దకు చేరుకుని బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, స్థానిక సర్పంచ్ సౌజన్య కపిల్, పంచాయతీ కార్యదర్శి వినయ్, కారోబారి లక్ష్మణ్, గ్రామ కమిటి సభ్యుడు సుభాష్ రెడ్డి, ఐకెపి సీసీ రాజేశ్వర్, వివోఏలు రాజ్ కుమార్, సుమలత, శ్రీనివాస్, ఏఎన్ఎంలు సునీత, మరియా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు, బతుకమ్మ

<u>దహెగాం, ప్రభాతవార్త :</u>

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పెసరికుంట గ్రామంలో ఘనంగా బోనాలు, బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్బంగా బోనాలు, బతుకమ్మలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్, తహసీల్దారన రాథోడ్ ప్రహ్లద్ ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.



# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వెల్ బేబీ షో

<u>దండేపల్లి, ప్రభాతవార్త</u>



దండేపల్లి మండలంలోని మేదరిపేట గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమం కొనసాగింది ఇందులో భాగంగా వెల్ బేబీ షో నిర్వహించారు. అంగన్వాడీ పిల్లల బరువులు ఎత్తులు తీసి(పెరుగుదల పర్యవేక్షణ) వయస్సుకు తగ్గ బరువు, వయస్సుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు, కరెక్ట్‌గా ఉన్న పిల్లలతో వెల్ బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల అంగన్వాడి సెంటర్‌లో బరువుకు, ఎత్తులు, జబ్బ చుట్టూ కొలత తీసి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలకి సూపర్ వైసరీ ఫీడింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సైపర్‌వైజర్ వాణి హాజరై పిల్లలకి, తల్లి తండ్రులకి పిల్లల పెరుగుదల పర్యవేణపై అవగాహన కల్పించారు. చిన్నారికి అన్న ప్రాసన చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పొన్నం వాణి, మేదరిపేట అంగన్వాడి టీచర్‌లు సుజాత, పుష్పలత, సుమలత, అంగన్వాడీ ఆయాలు, పిల్లలు, తల్లులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కులవృత్తులు, చేతి వృత్తుల వారి నుండి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ది అధికారి వినోద్ కుమార్

<u>మంచిర్యాల, ప్రభాతవార్త</u>

వెనుకబడిన వర్గాల కులవృత్తులు, చేతివృత్తుల వారు 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 18 న నుండి 55సం॥ల వయస్సు గల వెనుకబడిన వర్గాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1లక్ష రూపాయలు, పట్టన ప్రాంతాలలో 2లక్షల రూపాయలు గల వారు ఆన్‌లైన్‌లో ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరనుదుగా మంచిర్యాలలో ఈ పథకం ప్రారంభించడం జరుగుతుందని, ఆధార్ కార్డు, కులం, ఆదాయ, ధృవపత్రం 2023 నివాస ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, ఫోటోలతో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# 14నుండి ఎస్.ఎస్.సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

### జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సదయ్య

<u>మంచిర్యాల, ప్రభాతవార్త</u>

జిల్లాలో ఈ నెల 14వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఎస్.ఎస్.సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విదానయశాఖ అధికారి ఎస్.సదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14,15,16,17,19,21,21,22 తేదీలలో ఉదయం 9.30గం॥ల నుండి 12.30/12.50 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, లక్షెట్టిపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, చెన్నూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, టి.ఎస్.డబ్ల్యూ. ఆర్ఎస్(బాలికలు), బెల్లంపల్లిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాళ్ళగురిజాలలో గల టి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్(బాలుర) జూనియర్ కళశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్ధులు సకాంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షల నిర్వహణ కొరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను స్వాధీనం చేసుకున్న తహసిల్దార్

<u>కడెం, ప్రభాతవార్త :</u>

కడెం చిట్యాల గ్రామ సమీపంలో అక్రమంగా వేసిన ఇసుక కుప్పలను గుర్తించి దాదాపు 35 ట్రాక్టర్ల ఇసుకను పంచనామ నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తహసిల్దార్ చిన్నయ్య తెలిపారు. ఈ నివేదికను తదుపరి చర్యకోసం జిల్లా అధికారులకు నివేదిక సమర్పించడం జరిగిందని, మండలంలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరిగినచో తగిన చర్య తీసుకుని వాహనాలనడు సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.

# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 09, జూన్ 2023 | 8 పేజీలు


సమీకృత కలెక్టరేట్ భవనం

## ప్రారంభోత్సవానికి అన్ని హంగులతో సిద్ధం



4లో...

**ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ్యులు బాల్క సుమన్**

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ నెల 9వ తేదీన ప్రారంభించేందుకు సమీకృత కలెక్టరేట్ భవనం అన్ని హంగులు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉందని ప్రభుత్వ విపన, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు

తెలంగాణ ప్రభుత్వంలో అడవుల రక్షణకు

# విశేష కృషి





వివరాలు 4లో..

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, పచ్చదనం పెంపుకు విశేష కృషి చేస్తుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని చించోలి(బి) సమీపంలో గండిరామన్న హరితవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన జంజల్ సఫారీని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సఫారీ వాహనాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి స్వయంగా ఐదు కిలోమీటర్లు నడిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటుతున్నామని, ఇప్పటికే లక్షాన్ని అధిగమించడానికి ఇది నిరంతరం ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో నర్సరీలను ఏర్పాటుచేసి మొక్కలను పెంచుతున్నామన్నారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అడవుల సంరక్షణ చర్యల వల్ల వన్యప్రాణుల సంఖ్య పెరిగిందని, మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వ్ నుంచి కవ్వాల్ టైగర్ రిజర్వ్ జోన్‌కు పులులు వలసవచ్చి ఆవాసం ఏర్పాటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.



వివరాలు 4లో..

## అట్టహాసంగా చెరువుల...

# సంబురం

**బతుకమ్మలు, బోనాలతో పాల్గొన్న మహిళలు**



*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

తెలంగాణ అవతరన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటి పారుదల శాఖ మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ కాగజ్‌నగర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గురువారం అట్టహాసంగా చెరువుల పండుగను నిర్వహించారు. కాగజ్ నగర్ మండలంలోని కోసిని గ్రామం లోని చెరువు కట్ట వద్ద నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ బొరకడే హేమంత్ సహదేవరావుతో కలిసి సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన....

# పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



4లో...

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

జిల్లాలో పంచాయతీరాజన శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఆదే శించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాల యంలో పంచాయతీ రాజ్‌శాఖ అధికారులతో అభివృద్ధి పనులకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వమించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీరాజన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వెంతనలు రహదారులు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.

ప్రతీ ఒక్కరూ

# ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి



వివరాలు 4లో..

**విగ్రహ ప్రతిష్టాపనకు హాజరైన మంత్రి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాలు అభివృద్ధికి నోచుకున్నాయని, నియోజకవర్గంలో 900 మందిరాలను అభివృద్ధి చేసుకున్నామని, ఎల్లపల్లి గ్రామంలో ఒక కోటి 65 లక్షలతో 6 ఆలయాలను నిర్మించినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని, తద్వారా మనసు ఆహ్లాదంగా ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం అడవుల రక్షణకు విశేష కృషి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :** సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభు త్వం అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, పచ్చదనం పెంపుకు విశేష కృషి చేస్తుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని చించోలి(బి) సమీపంలో గండిరామన్న హరితవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన జంజల్ సఫారీని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సఫారీ వాహనాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి స్వయంగా ఐదు కిలోమీటర్లు నడిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటుతున్నామని, ఇప్పటికే లక్షాన్ని అధిగమించడానికి ఇది నిరంతరం ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామపంచాయతీ, మున్సి పాలిటీలలో నర్స రీలను ఏర్పాటుచేసి మొక్కలను పెంచుతున్నామన్నారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అడవుల సంరక్షణ చర్యల వల్ల వన్యప్రాణుల సంఖ్య పెరిగిందని, మహారాష్ట్రలోని



తడోబా టైగర్ రిజర్వ్ నుంచి కవ్వాల్ టైగర్ రిజర్వ్ జోన్‌కు పులులు వలసవచ్చి ఆవాసం ఏర్పాటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రాన్ని పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. అడవుల ప్రత్యేకత కాపాడుతూనే పర్యావరణహిత టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గండిరామన్న హరితవనంలో సందర్శించే వారికి సరికొత్త అనుభూతి కల్పించేందుకు రెండు ప్రత్యేక ఓపెన్‌టాప్ సఫారీ వాహనాలతో పాటు పెట్రోలింగ్ వాహనాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. వీటి కోసం రూ.39 లక్షలు వెచ్చించామని తెలిపారు. అర్బన్ పార్కులో జంగల్ సఫారీ నిర్వహించడం అద్భుతంగా ఉందని కొనియాడారు. పార్కులో అడ్వెంచర్ కార్యక్రమాలతో పాటు పిల్లలు, పెద్దలందరికీ ఆహ్లాదం, వినోదం కలిగించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. హరితవనంలో కోతుల సంరక్షణ, పునరావాస కేంద్రం, మూషిక జింకల పార్కు, చైన్‌లింక్, ఎకోహాట్స్, సైక్లింగ్, వాచ్ టవర్స్, చిన్న పిల్లల ఆటస్థలం లాంటి సౌకర్యాలను సందర్శకుల కోసం ఇప్పటికే అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. పార్కును మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని తెలిపారు.



అనంతరం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 19న నిర్వహించనున్న హరితోత్సవ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియల్, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి రెడ్డి, కవ్వాల్ టైగర్ రిజర్వ్ జోన్‌ఫీల్డ్ డైరెక్టర్ వినోద్ కుమార్, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్, బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ శర్వణన్, జిల్లా అటవీ అధికారి హిరామత్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా చెరువుల సంబురం

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ అవతరన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటి పారుదల శాఖ మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ కాగజ్‌నగర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గురువారం అట్టహాసంగా చెరువుల పండుగను నిర్వహించారు. కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామంలోని చెరువు కట్ట వద్ద నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బొరకడే హేమంత్ సహదేవరావుతో కలిసి సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్నారు. అదే విధంగా గన్నారం మండవ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొన్నారు. కోసిని గ్రామంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కోనేరు



కోనప్ప మాట్లాడుతూ రైతులకు 10 వేల రూపాయలు, రైతు భీమా దొరకడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ పుణ్యమేనని అన్నారు. రైతు చనిపోతే వారి కుటుంబానికి రైతు భీమా పథకం కింద 5 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం వెంటనే లభిస్తుంనది అన్నారు. అదే విధంగా 24 గంటల కరెంటు సౌకర్యం కూడా లభించడం రైతులకు గొప్ప వరమని అన్నారు. రైతులను రాజు చేయడమే సీఎం కేసిఆరన ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘతన సీఎం కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. అంతకు ముందు మహిళలు, బతుకమ్మలు, బోనాలతో ఊరేగింపు నిర్వహించి ఆటా పాటలతో చెరువు వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోసిని సర్పంచ్ నగునూరి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, గ్రామస్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో పంచాయ తీరాజ్‌న శాఖ ఆధ్వ ర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహ దేవరావు ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ రాజ్‌శాఖ అధికారులతో అభివృద్ధి పనులకు సంబంధించి



సమీక్ష సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీరాజన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వెంతనలు రహదారులు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న వేళ ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలన్నారు. వర్షాలు పడే లోపు పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. వంతెనలు పూర్తియిన చోట మిగిలిన అప్రోచ్ రోడ్డు పనులను కూడా పూర్తి చేయాలన్నారు. పనులు చేయడంతో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఈఈ రామ్ మోహనద్రావు, డిఆర్డిఓ సురేందస్, పంచాయతీ రాజ్ డిఈ కృష్ణ, సంబంధితశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవానికి అన్ని హంగులతో సిద్ధం

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*



**మొదటి పేజి తరువాయి** గురు వారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల (కలెక్టరేటన) భవన సము దాయం, బహిరంగ సభాస్థలి, ప్రాంగణాలను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల డి.సి.పి.సుధీర్ రామ్‌నాథ్ కేకన్, శాసన మండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రారంభోత్స వం,సభాస్థలి ఏర్పాట్లపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల కోసం త్రాగునీరు, మజ్జిగ పంపిణి నిరంతరంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలలని తెలిపారు. విద్యుత్ దీపాలు, మైక్, సౌండ్ సిస్టమ్స్ పనులను పకడ్బంధీగా చేపట్టాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులుపాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలను మత్స్య కారులు సద్వినియోగం చేసుకోవాలి

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టరట్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం స్థానిక రెవెన్యూ గార్డెన్‌లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేపల ఆహార పండుగ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత మత్స్య శాఖ అభివృద్ధి ప్రగతి నివేదికను జిల్లా మత్స్య శాఖ అధికారి వై సాంబశివరావు సమావేశంలో వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నదని, అవకాశాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అంతకు ముందు చేపల ఆహార పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, ఎంపీపీ గోవర్ధన్, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాలు అభివృద్ధికి నోచుకున్నాయని, నియోజకవర్గంలో 900 మందిరాలను అభివృద్ధి చేసుకున్నామని, ఎల్లపల్లి గ్రామంలో ఒక కోటి 65 లక్షలతో 6 ఆలయాలను నిర్మించినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని, తద్వారా మనసు ఆహ్లాదంగా ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. దేవాలయాల్లో మానసిక ప్రశాంతత ఉంటుందని, మొన్ననే ముఖ్యమంత్రి, కలెక్టర్‌చే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, రోడ్డు ప్రారంభించుకున్నట్లు తెలిపారు. జూలై నెల నుంచి సొంత జాగ ఉన్నవారికి గృహలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం మూడు లక్షలు సాయం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి రెడ్డి, అల్లోల మురళీధర్‌రెడ్డి, జడ్పిటిసి జీవన్‌రెడ్డి, ఆత్మ చైర్మెన్ గంగారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంగాధర్, పిఎసిఎస్ చైర్మెన్ బోండ్ల గంగాధర్, ఎన్.రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెరువుల పండుగ

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వ ర్యంలో చెరువు కట్ట మైసమ్మ పండు గను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకల్లో గ్రామస్థులు ఆధిక సంఖ్యలో పాల్గొనగా భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండలాద్యక్షుడు, ఎంపిటిసి ఆకుతోట రాజేష్, ఎంపిఓ జగదీష్, ఈవో భూమేష్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండి లింగాస్వామి గౌడ్, గంగపుత్ర సంఘ సభ్యులు, బిఆర్ఎస్ పారీట నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-మండల కార్యదర్శి జోగుల మల్లయ్య**

నస్పూర్, ప్రభాతవార్త



ఈ నెల 11న కొత్తగూడెంలో నిర్వహించే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను కార్మికులు, సిపిఐ ప్రజా సంఘాలు, నాయకులు, మేధావులు యువకులు, విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య కోరారు. ఈ మేరకు గురువారం నస్పూర్ పట్టణంలోని నర్సయ్య భవన్‌లో స్పై నాయకులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోగుల మల్లయ్య మాట్లాడుతూ ఈ నెల 11న ఉదయం 8గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్ నుండి సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా గర్జన సభ ద్వారా దేశంలో మతతత్వ రాజకీయాలను ఓడించడం కోసం, దేశంలో మతాల మధ్య కులాల మధ్య చిచ్చు రేపుతున్న ఆర్ఎస్ఎస్, బిజెపి దొంగ రాజకీయాలకు స్వస్తి పలకాలని సిపిఐ ప్రజలను కోరనుందన్నారు. బిజెపి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయకుండా కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లు మాఫీ చేస్తుంన్నారు. గోబెల్స్ ప్రచారంతో దేశాన్ని ఏలుతున్న బిజెపి దొంగ రాజకీయాల్ని క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడానికి బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకట్ట వేసేందుకు ప్రజా గర్జన తోడ్పడుతుందని ఆశాభవం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ఉద్యమ సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల దాసు, దొద్దిపట్ల రవీందర్, తంగళ్ళపల్లి సురేష్, కంచం పోశం, తీగల కొముర్య, గునిగంటి నర్సింగరావు, నూకల రాజయ్య, అల్ల లచ్చిరెడ్డి, బత్తుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి లెదర్ పార్క్‌కు నిధులు మంజూరు చేయాలి

**-మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్**

మందమర్రి, ప్రభాతవార్త



గురువారం మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాట్లాడుతూ రేపు మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మందమర్రిలో ఉన్న లెదర్ పార్కు అంశంలో నిధులు కేటాయించడంతో పాటు లెదర్ పార్కు ప్రారంభానికి సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మందమర్రిలో లెదర్ పార్కు కొరకు 25ఎకరాల స్థలాన్ని కేటాయంచడం జరిగిందని అందులో స్థానిక మాదిగలకు చెప్పుల తయారీలో శిక్షణ కూడా ఇచ్చారని తర్వాత పాలకుల నిర్లక్ష్యం వల్ల లెదర్ పార్కు ప్రారంభానికి నోచుకోలేదు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన మాదిగలకు ఉపయోగపడే లెదర్ పార్కు అంశంలో ముఖ్యమంత్రి చొరవచూపాలని ముఖ్యమంత్రిని ఒప్పించి బాధ్యతను స్థానిక ఎమ్మెల్యే బాల్కసుమన్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ బాధ్యత తీసుకోవాలని కొరుతున్నాం. 2016 సంవత్సరంలో మంత్రి కెటిఆర్ అసెంబ్లిలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అడిగిన ప్రశ్నకు సమాదానంగా 2018 సంవల్సరం వరకు రాష్ట్రంలో అన్ని లెదర్ పార్కులు తెరిపిస్తామని స్టేషన్ ఘన్‌పూర్‌ను మెగా లెదర్‌పార్కుగా అభివృద్ది చేయడంతో పాటు మందమర్రితో పాటు మిగతా మిని లెదర్ పార్కులను అనుసందానం చేస్తామని ప్రకటించారు. కానీ ఆ ప్రకటన పరిమితం అయ్యింది తప్పా ఆచరణ రూపం దాల్చలేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మాదిగల పట్ల నిర్లక్ష్యం విడనాడి లెదర్ పార్కుకి నిధులు కేటాయించాలని డిమండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు కడారి రమేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు కొలుగూరి విజయ్ కుమార్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామంచ కుమార్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదిర్శి పల్లె సమ్మయ్య మాదిగ మాదిగ జన సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి తుంగపిండి రాజేష్, మాదిగ, సీనియర్ నాయకులు బచ్చలి భీమన్న, మాదిగ రాఘవులు మాదిగ, కల్లెపల్లి రాజయ్య మాదిగ, ఆసంపల్లి ప్రమోద్ మాదిగ, కొలుగూరి పృధ్వీరాజ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పైసల కోసం ప్రాణాలు తీసిన పెనిమిటి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త




పట్టణంలోని భగత్ సింగ్ నగర్ ఏరియా సింగరేణి క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న లక్కాకుల మల్లమ్మ అనే వృద్దురాలిని తన భర్త లచ్చిరెడ్డి గొడ్డలితో హతమార్చాడు. పట్టన ఎస్ఐ అశోక్, సిఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు సింగరేణి రిటైర్‌మెంట్ అయిపోయన్నప్పటి నుండి తన భార్య మల్లమ్మ మీదుగానే సంసారం నడిచేది అని, అలాగే ఉద్యోగం దిగిపోయినాక వచ్చిన పైసలు, వాళ్ల ఊరిలోనే పొలం కౌవులుకు ఇచ్చిన డబ్బులు మొత్తం తన భార్య మల్లమ్మ దగ్గరనే ఉండేవి అని అన్నారు. గత 10 సంవత్సరాల నుండి నిందితుడిని తన భార్య పైసల గురించి వేధిస్తు ఉండేది అని, అలాగే తన భార్య పేరు మీద ఉన్న భూమి అమ్ముదామంటే ఒప్పుకోకపోయేది అని ఆ విషయంలో చాలా సార్లు గొడవలు అయ్యాయి అని తెలిపారు. అంతేకాకుండా ఒప్పుకోక పోతే చంపుతా అని బెదిరించే వాడు అని అయినా కూడా ఒప్పుకునేది కాదు అని అన్నారు. అదేవిధంగా పెన్షన్ డబ్బులతో పాటు అన్ని డబ్బులు తన భార్య దగ్గరనే ఉంచుకునేది అని తన అవసరాలకు ఇవ్వకపోగా గొడవలు పెట్టేది అని భార్యని చంపితే మొత్తం డబ్బులు తానే వాడుకోవచ్చు అనే దురుద్దేశంతో బుధవారం నాడు రాత్రి 8గం॥ల సుమారులో భార్య మల్లమ్మతో పైసలు గురించి గొడవకు దిగాడు. అదే అదనుగా భావించి లచ్చిరెడ్డి అనుకున్న ప్రకారం ఇంట్లో ఉన్న గొడ్డలితో తన భార్య మెడ పై దాడి చేసి చంపినట్లు వివరించారు. నిందితుడు అతని భార్యను చంపడానికి ఉపయోగించిన గొడ్డలిని అతని ఇంట్లో స్వాదీనం చేసుకొని అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు


# మైనార్టీ గురుకులాలలో పనిచేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**-జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

మంచిర్యాల, ప్రభాతవార్త

మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలో పనిచేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని సబ్జెక్టులు టి.జి.టి/పి.జి.టి/జె.ఎల్/పి.ఈ.టి.స్టాఫ్ భర్తీ చేయనున్నందున మహిళ, పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒకన ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల విషయ పరిజ్ఞానము, బోధన నైపుణ్యము, అనుభవము, ఆంగ్ల భాష పరిజ్ఞానము, డెమో ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేసి భవిష్యత్తులో ఏర్పడే ఖాళీల యందు పొరుగు సేవల విధానంలో అవకాశం కల్పించడం జరుగుతందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సరైన ధృవపత్రాలతో జిల్లాలోని మంచిర్యాల(బాలికలు), బెల్లంపల్లి(బాలికలు), చెన్నూర్(బాలుర) గురుకులాలలో, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5గం॥లోగా సమర్పించాలని, విద్యార్హతలు, ఇతర వివరాలకు కొరకు మైనార్టీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించవ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మంచిర్యాల వార్త



# సెల్‌ఫోన్ పోతే పోలీసులకు సమాచారం ఇవ్వండి

**-దండేపల్లి ఎస్ఐ కె.ప్రసాద్**

దండేపల్లి, ప్రభాతవార్త



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి అప్పగించారు. దండేపల్లి పోలీసులు వివరాల్లోకి వెళితే జన్నారం మండలానికి చెందిన గాజుల గజేందర్ ఫోన్ ఎక్కడో పడిపోవడంతో దండేపల్లి పోలీసులకు పిర్యాదు చేయాగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసిన టెక్నికల్ టీమ్ సహ్యాడు ఎల్ సంతోష్, రైటర్ సిఎచ్ తిరుపతి, ఐటి కోర్ టీమ్ రామగుండం ద్వారా ఫోన్‌ని గుర్తించి సెల్‌ఫోన్‌ను బుధవారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.ప్రసాద్ మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్‌ను దొంగిలించిన పొగొట్టుకున్నట్లయితే ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశంను ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.

# బిసి బంధు అమలు చేయాలి

**-తెలంగాణ బిసి జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్**

నస్పూర్, ప్రభాతవార్త



బిసిల సంక్షేమం కోసం బిసి బంధును ఎప్పుడు అమలు చేస్తారో తెలపాలని తెలంగాణ బిసి జాగృతి జిల్లా అధ్యక్షలు నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి నేటి వరకు బిసిల సంక్షేమాన్ని విస్మరించి ముఖ్యమంత్రి కులవృత్తులు చేసుకునే వారిలో ఆర్థిక సహాయం కొంత మందికే ఇస్తామనడం సరికాదన్నారు. నియోజవకర్గంలో 50వేల పైన బిసిలు ఉంటే కేవలం 12 వందల మందికి లక్ష రూపాయలు ఇస్తామనడం దారుణమన్నారు. దళిత బంధు మాదిరి బిసి బంధు అమలు చేయాలన్నారు. 9ఏండ్లలో బిసి కార్పొరేషన్ పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేశారని, బిసి కార్పొరేషన్ నుండి లోన్లు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ లేవని, డబుల్ బెడ్ రూంల కేటాయింపులో కూడా అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో ఎక్కువ నష్టపోయింది. బిసిలేనన్నారు. వెంటనే అర్హులైన బిసిలందరికి బిసి బంధు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి జాగృతి నాయకులు గోళ్ల సత్యనారాయణ, ఏదునేరి రమేష్, మంచెర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# నర్మాలలో ఫిష్‌పుడ్ ఫెస్టివల్ ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఫిష్ పుడ్ ఫెస్టివల్‌ను నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు గురువారం ప్రారంభించారు. గ్రామం నుండి బోనాలు, బతుకమ్మలతో నర్మాల ఎగువ మానేరు వరకు ఊరేగింపుగా తరలివెళ్లారు. అనంతరం ఎగువ మానేరు కట్ట మైసమ్మ వద్ద ఫిష్ పుడ్‌ఫెస్టివల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు, ఎంపీటీసీ బాలమణి, రైతుబందు సమితి మండలశాఖ అధ్యక్షులు రాజేందర్ , ఉప సర్పంచ్ పురం శోభారాణి పాలొన్నారు.

# త్వరితగతిన రోడ్డు పనులను పూర్తి చేయాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్ర రోడ్డు వెడల్పు కోసం నిధులు విడుదలైనప్పటికీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకుండా జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆర్టిఐ ఎండి జుబీర్ ధ్వజమెత్తారు. ఈసందర్భంగా గురువారం ఇంద్రవెల్లి ప్రెస్‌క్లబ్ సమావేశం మాట్లాడారు. ప్రమాదాలను నివారించేందుకు సీఎం కార్యాలయానికి సమర్పించిన పిటిషన్‌పై గత కలెక్టర్ సిక్తా పట్నాయక్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ఆదేశించినప్పటికీ జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. గతంలో తాను రోడ్డు వెడల్పు చేసి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వేసిన ఆర్టిఐపై సీఎం గత జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సమగ్ర విచారణ జరిపి పనులను చేపట్టాలని ఆదేశించారన్నారు. కానీ ఆర్‌అండ్‌బీ అధికారులు సంవత్సరం గడుస్తున్న ఇప్పటి వరకు ఎలాంటి పనులను చేపట్టలేదని వాపోయారు. నిధులు మంజూరు అయినప్పటికీ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. త్వరితగతిన పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. గత 8 సంవత్సరాలలో 20 పైగా మంది వాపోయారన్నారు. ఈకార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతిష్, ఉపాధ్యక్షుడు బాలేరావు భాస్కర్, సభ్యులు సంతోష్, సూరజ్, బాబా పాల్గొన్నారు.

# జిల్లాలో తీరని సాగునీటి కష్టాలు

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లోక ప్రవీణ్‌రెడ్డి
-బీజేపీ శ్రేణులతో కలిసి చనాక కోరట ప్రాజెక్టు సందర్శన

జైనథ్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రట ప్రభుత్వం 20 రోజుల పాటు రాష్ట్రంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లోక ప్రవీణ్‌రెడ్డి ఆరోపించారు. జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులు వాటి కెనాల్ పిల్లకాల్వల్లో నిర్మాణం పూర్తికాకుండానే సాగునీటి వారోత్సవాల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అధికార పార్టీ నేతలు సాగునీటి వారోత్సవాలు నిర్వహించడం హాస్యస్పదంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు సాగునీటి వారోత్సవాలు నిర్వహించిన నేపథ్యంలో గత 2015 సంవత్సరం నుంచి జైనథ్ మండలంలోని చనకా కోరట ప్రాజెక్టు నిర్మాణ పనులను ఎక్కడ పూర్తి చేశారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్‌రెడ్డి ఆ పార్టీ శ్రేణులతో కలిసి చనకా కోరట ప్రాజెక్టును గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న నియోజక వర్గంలోని జైనథ్ మండలంలో చేపడుతున్న చనాక కోరట ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు పిల్ల కాల్వలు పూర్తి చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు కట్కం రాందాస్, పార్లమెంట్ కో కన్వీనర్ మయూర్ చంద్ర, నఉప సర్పంచ్ శేఖర్ పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

బోథ్, ప్రభాతవార్త:

మండలంలోని గుర్రాలతండా గ్రామానికి చెందిన మల్లారి సింగ్ ఉర్మిళ దంపతులకు నలుగురు కుమార్తెలున్నారు. 8ఏండ్ల క్రితం ఉర్మిల చనిపోయారు. ఇంటి పెద్దదిక్కు మల్లారి సింగ్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంచాపడ్డాడు. ఇంటి పెద్ద మంచాన పడడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. మొదటి ఇద్దకు కుమార్తెలకు పెండ్లిలు కాగా, రెండవ కుమార్తె సరిత మానసిక వికలాంగురాలు, నాల్గవ కుమార్తె గంగోత్రి ఇంటింటికి తిరిగి అన్నం తీసుకువచ్చి కుటుంబానికి ఆకలి తీరుస్తుంది. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆ కుటుంబ సభ్యులను కలిసి నిత్యావసర సరుకులను అందించారు. అలాగే సొనాల గ్రామానికి చెందిన సునీల్ బైక్ ఆక్సిడెంట్‌లో గాయాలపాలయ్యారు. సునీల్‌ని పరామర్శించి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేశారు. బలరాంతో పాటు మనాల శేఖర్, రంజిత్,



సోలంకి శ్రీకాంత్, రవికాంత్, పవన్, సచిన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిల్లలు బడిబాట పట్టాలి

బోథ్, ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం బోథ్ మండలంలోని కౌట, సాంగ్వి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా బడీడు పిల్లలను గుర్తించి వారిని అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో 5 సంవత్సరాలు నిండినా పిల్లలను పాఠశాలలో నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అందరూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలకు పంపాలని కోరారు. గ్రామంలో బడిమానేసి బడిబాట ఒక్కరూ కూడా ఉండ కుండా గ్రామ పెద్దలు ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి చెప్పారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొడం చందన్, జీసీడీఓ చాయ,



ఎస్‌సీఆర్‌పీ విఠల్, ఉపాధ్యాయులు, గ్రామ పటేల్, అర్జున్, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ గంగాధర్ పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

-బహుజన సమాజ్ పార్టీ
జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

రైతులకు కావాల్సిన విత్తనాలను ఇవ్వకుండా నాసిరకపు విత్తనాలను ఇస్తున్నటువంటి ఫెర్టిలైజర్ షాపు డీలర్లపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రైతులకు విత్తన కొరత రాకుండా చూడాలని, నాసిరకం విత్తనాలు అందిస్తున్న షాప్ డీలర్లపై వ్యవసాయ అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్, జిల్లా ఇన్‌చార్జి రత్నపురం రమేశ్‌లు బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వెళ్లి జాయింట్ కలెక్టర్లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్, జిల్లా సెక్రటరీ ఆరిఫ్, మీర్జాబేగ్, జిల్లా మహిళ కన్వీనర్ ప్రేమకళ, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షురాలు మేస్రం మీనా, ఆదిలాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సిర్ర సంతోష్, జైనథ్ మండల కన్వీనర్



రావుల కొచ్చన్న, సోషల్ మీడియా అదిలాబాద్ ఇన్‌చార్జి సుజాన్ పాటిల్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# ఘనంగా చెరువుల పండుగ

- హాజరైన ఎంపీపీ పంద్రజైవంత్‌రావు

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని ఘన్పూర్ గ్రామ పంచాయతీలోని అనుబంధ గ్రామమైన చింతగూడ గ్రామ శివారులో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా మన చెరువులో కట్ట మైసమ్మ పూజ కార్యక్రమం నిర్వహించారరు. ఈకార్యక్రమంలో చెరువు కట్టపై గల మైసమ్మకు పూజ కార్యక్రమం చేపట్టారు. ఎంపీపీ జైవంత్‌రావు, గ్రామ పటేళ్లు పూజలు చేసి మైసమ్మ కట్టను కాపాడాలని, వానలు బాగా కురవాలని చెరువు నిండాలని, చేపలు అభివృద్ధి చెందాలని పూజలు చేసి మొక్కలు తీర్చుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ కనక భీమ్‌రావు, సర్పంచ్ పంద్రా లతా, ఉప సర్పంచ్ వెడవ పార్వతి, ప్రవీణ్, వార్డు సభ్యులు గ్రామ పటేళ్లు, గ్రామ పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ, బోనాలతో చెరువు కట్టవద్ద పొలాల వాతావరణంలో సంబరాలను చేసుకోవడం జరిగింది.

# అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం

జైనథ్,ప్రభాతవార్త:



మండలంలోని కూర గ్రామంలో ఒకటవ అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు అక్షరాభాస్యం చేయించిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శృతి ఈ సెంటర్‌లో పిల్లల తల్లులు పాల్గొ న్నారు. మొదట అంగన్‌వాడీ సెంటర్ ఉపాధ్యాయురాలు బి.నర్సయ్య పిల్లలకు పోషక ఆహారం అందించడం జరిగింది. అదేవిధంగా వారి యొక్క పిల్లల ఆరోగ్యం కోసం ఏఎన్‌ఎం పల్లవి అంగన్‌వాడీ సెంటర్‌లో పాల్గొన్నారు. వారి తల్లిదండ్రులకు వచ్చేది వర్షాకాలం వ్యాధుల పట్ల చిన్నపిల్లల జాగ్రత్త వహించాలని పిల్లల తల్లులకు వివరించడం జరిగింది. ఈకార్యక్రమాన్ని సూపర్‌వైజర్ శృతి, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు నరసమ్మ, ఏఎన్‌ఎం పల్లవి, ఆశావర్కర్ లక్ష్మిలతో పాట పిల్లలు, తల్లులు పాల్గొని ఈ యొక్క అక్షరాభ్యాసాన్ని ప్రారంభించారు.

# బెల్గామ్‌లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం

జైనథ్, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ లక్ష రుణమాఫీ ఏమైందని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా గురువారం జైనథ్ మండలంలోని బెల్గాం, మాకోడ గ్రామాలోలన కరపత్రాలను ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్, ఆదిలాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, భీమ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# బోర్డు నిబంధనల మేరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జూన్ 12వ తేదీ నుండి ప్రారంభయ్యే సప్లమెంటరి పరీక్షలను బోర్డు నిబంధనల మేరకు సజావుగా నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం ఇంటర్ విద్య కార్యాలయంలో పరీక్షా నిర్వాహకులు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్, కస్టోడియన్ అధికారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సపందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 8 కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా నిర్వాహకులు రెవెన్యూ, వైద్యం పోలీస్, ఎలక్ట్రిసిటి, పోస్టల్, ఆర్టిసి, తదితర లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులతో సమన్వయ పర్చుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున నీరు, నీడ , తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ జనరల్ విద్యార్థులు 1284 మరియు 113 ఒకేషనల్ మొత్తం 1397 విద్యార్థులు కాగా, ద్వితీయ సం. జనరల్ విద్యార్థులు 623 మరియు 118 ఒకేషనల్ మొత్తం 738 విద్యార్థులు పరీక్షను రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు నైతం, శంకర్, తిరుపతి మరియు నిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఊరూరా చెరువుల పండుగ వేడుకలు

**జైనూర్, ప్రభాతవార్త :**



దశాబ్ది తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఉత్సవాల్లో భాగంగా గురువారం ఊరూరా చెరువుల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జంగాం పంచాయతీలోని కోకగూడలో మహిళలు ప్రజలు బోనాలతో పాటు బతుకమ్మలతో ర్యాలీ నిర్వహించారు అనంతరం చెరువు వద్ద ప్రత్యేక పూజలు చేసి బతుకమ్మ ఆటలు, నృత్యాలు చేసి ఎంతో ఉత్సాహంగా చెరువు పండుగ వేడుకలు నిర్వహించారు. అదే విధంగా శివనూర్ జామిని జైనూర్, కాసి పటేల్‌గూడ చెరువులలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించి బతుకమ్మ ఆటలు మహిళలు నాయకులు అధికారులు సైతం నృత్యాలు చేసి ఆలరింపచేశారు. వేడుకల సందర్భంగా చెరువుల వద్దనే సహపంక్తి బోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరమల విశ్వనాథ్ వైస్ ఎంపిపి లక్ష్మణ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్‌లాల, టీఆర్ఎస్ యువ నాయకులు మెస్రం అంబాజిరావు, ఎంపిడిఓ ప్రభుదయ, తహసీల్దార్ షమీర్ అహ్మద్, ఆర్ఐ సుధాకర్ జైనూర్ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మిపార్వతి మెస్రం రాహుల్, శ్యామ్‌రావు, కార్యదర్శిల సంఘం జిల్లా అధ్యక్షులు చెన్న మధుకర్, కార్యదర్శులు అధికారులు, నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి నిదర్శనం..... గత సంవత్సరం ఫెక్లీలతో బడిబాట కార్యక్రమం

**కౌటాల, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వ బడిఈడు పిల్లలను, బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం ఈనెల 3వ తేదీ నుండి ప్రారంభమై ఈనెల 17న ముగియనుంది. కానీ కౌటాల మండలంలోని ముత్తంపేట గ్రామంలో బారేవాడ ప్రాథమకి పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం దీనికి భిన్నంగా గత సంవత్సరం ప్లెక్సీలు వాడుతూ అందులోని విద్యా సంవత్సరాన్ని స్కెచ్‌పెన్నులతో మార్చి ఈనెల 3వ తేదీ నుండి 2024 జూన్ 30 వరకు సరి చేసిన ఫ్లెక్లీలతో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. విద్య నేర్పే ఉపాధ్యాయులే ఇలా ఉంటే విద్య నేర్చుకునే విద్యార్థుల పనిస్థితి ఎలా ఉంటుందోనన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. విద్యాశాఖ నుండి వచ్చిన ఉత్తర్వులను చూడకుండానే కార్యక్రమం నిర్వహిస్తున్నారా అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుల పనితీరు మార్చుకోవాలని అంటున్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి రమేష్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో కోర్టులోని సమావేశ మందిరంలో పాత్రికేయులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 10వ జిల్లా కేంద్రంలోని స్థానిక కోర్టు ఆవరణలో నిర్వమించే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని సూచించారు. క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు ప్రిలిటిగేషన్ కేసులు, బ్యాంకు, ఎలక్ట్రిసిటి, భూతగాదా కేసులు, వివాహ/కుటుంబ తగాదాల కేసులు, మోటర్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండన, చెక్‌బౌన్స్ కేసులతో పాటు ఇతర రాజిపడదగు కేసులను కక్షిదారులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి



యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ (టి)లో చెరువుల పండుగ

**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగి 9 సంత్సరాలు పూర్తయి 10వ సంవత్సరంలో అడుగు పెడుతున్న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజున ఘనంగా చెరువుల పండుగ మండలంలో నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో మహిళు బోనాలు బతుకమ్మలతో డబ్బు చప్పుళ్లతో చెరువుల వద్దకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామలలో బతుకమ్మలు బోనాలతో మహిళలు ర్యాలీగా వీధుల వెంటా రావడంతో పండగ శోభ సంచరించుకుంది. మహిళలు కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ తారామణి , తహసీల్దార్ రియాజ్ అలీ సిడిపిఓ విజయలక్ష్మి, ఏపీఎం దుర్గయ్య నాయబ్ తహసీల్దార్ మొబిన్ ఈవో కృష్ణమూర్తి మండల కోఆప్షన్ నెంబర్ కిజర్ హుస్సేన్ ఇఫాత్ , ఐకెపి సిబ్బంది అంగన్వాడి సిబ్బంది మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# కోసిని గ్రామంలో పంటసాగు వివరాల సేకరణ

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామంలో ఏఈఓ సృజన పంటసాగు వివరాలు సేకరించారు. గురువారం కోసిని గ్రామంలో సర్పంచ్ నగునూరి శ్రీనివాస్, ఆదర్శ రైతు పురుషోత్తంతో పాటు గ్రామ పెద్దలు,రైతులు రవి, శ్రీనివాస్, ఆనంద్‌రావు, రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోసిని గ్రామంలో బోర్, చెవురు, బావులు, కుంటలు,కెనాల్‌ల కింద, వర్ధాధారంగా రైతులు ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారనే వివరాలను సేకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఓ సృజన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంట సాగు వివరాలను సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



మత్స్యకార సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్‌ను స్థానిక ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జడ్పిటిసి జిల్లా ఫోరం అధ్యక్షులు అరిగెల నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఆదివాసి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఆరు చేసిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫిష్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ విజయ్‌కుమార్, ఎఫ్ఎస్ఓ మధుకర్, ఎఫ్ఎం శేఖర్ రామ్‌రావు, ఎఫ్ఏ నరేష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఘనంగా చెరువుల పండుగ

**చింతలమానేపల్లి, ప్రభాతవార్త :**



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చెరువుల పండుగను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని డబ్బా, బాబాసాగర్, చింతలమానేపల్లి, తదితర గ్రామాల్లో రైతులు గ్రామస్థుల మధ్య బోనాలతో ఊరేగింపు నిర్వహించి చెరువుల వద్ద బోనాలు సమర్పించారు. కట్ట మైసమ్మ వద్ద మొక్కులు తీర్చారు. నాన్ వెజ్‌తో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ డుబ్బుల నానయ్య, కోఆప్షన్ సభ్యులు నాజీమ్ హుస్సేన్, తహసీల్దార్ మస్కుర్ అలీ, కౌటాల సీఐ సాదిక్ పాషా, ఇంచార్జి ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఏపీఓ గోవర్ధన్ సింగ్, ఆయా జీపిల సర్పంచ్‌లు, సెక్రటరీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

**-ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక అనేక చెరువులను అభివృద్ధి పర్చాలని మత్స్యకారులను కూడా అండగా నిలిచిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తెలంగాణ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తలమడుగు మండలంలోని దేవాపూర్





గ్రామంలో స్థానిక సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా ఆధ్వర్యంఒ ఘనంగా ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరయ్యారు. ఆయనను ఘనంగా డప్పు చప్పుల నడుమ డీజే పాటలతో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామంలో నుంచి చెరువు వరకు భారీ ఊరేగింపును తీశారు. ఇందులో ఎమ్మెల్యే మత్స్య కారులు లాగా వారి పనిముట్లు భుజనా వేసుకొని చెరువులో వలవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం వరకు మా గ్రామం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఈరోజు తెలంగాణ వచ్చాక అనేక సంక్షేమ పథకాలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో కోట్ల రూపాయలు మా కోసం స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వం అందించి మా గ్రామాన్ని అభివృద్ధి బాట నడుపుతుందన్నారు. ఈకార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ వెంకటేష్, స్థానిక సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా, నాయకులు కటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ప్రకాష్, రాజేశ్వర్, సంతోష్, ఎంపీటీసీ చంటి,



సునీతారెడ్డి, పల్లవి, గంగాధర్, ఆశన్నయాదవ్, వెంకటరెడ్డి, జావిద్ ఖాన్, రామ్ కిషన్, పోచ్చన్న పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఖండోబా మూర్తి శిఖర ప్రతిష్టాపన

**-ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక అనేక చెరువులను అభివృద్ధి పర్చాలని మత్స్యకారులను కూడా అండగా నిలిచిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తెలంగాణ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా ఆధ్వర్యంఒ ఘనంగా ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరయ్యారు. ఆయనను ఘనంగా డప్పు చప్పుల నడుమ డీజే పాటలతో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామంలో నుంచి చెరువు వరకు భారీ ఊరేగింపును తీశారు. ఇందులో ఎమ్మెల్యే మత్స్య కారులు లాగా వారి పనిముట్లు భుజనా వేసుకొని చెరువులో వలవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం వరకు మా గ్రామం ఎటువంటి అభివృద్ధికి నోచుకో లేదని ఈరోజు తెలంగాణ వచ్చాక అనేక సంక్షేమ పథకాలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో కోట్ల రూపాయలు మా కోసం స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వం అందించి మా గ్రామాన్ని అభివృద్ధి బాట నడుపు తుందన్నారు. ఈకార్య క్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, మండల కన్వీనర్



వెంకటేష్, స్థానిక సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా, నాయకులు కటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ప్రకాష్, రాజేశ్వర్, సంతోష్, ఎంపీటీసీ చంటి, సునీతారెడ్డి, పల్లవి, గంగాధర్, ఆశన్నయాదవ్, వెంకటరెడ్డి, జావిద్ ఖాన్, రామ్ కిషన్, పోచ్చన్న పాల్గొన్నారు.

## ఊరూరా చెరువుల పండగ

హాజీపూర్, ప్రభాతవార్త: సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందని ఇల్లే లేదని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ముల్కల్ల, గుడిపేట్, రాపల్లి, దొనబండ, టీకనపల్లి, సబ్బే పల్లి గ్రామంలో చెరువు కట్టలపై ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో కోలా హలంగా జరిగింది. గుడిపేటన గ్రామంలో డీజే పాటల మధ్య బతుకమ్మ, బోనాలతో మహిళలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. చెరువు కట్టలపై బోనాలు, బతుకమ్మలు, కోలాట భజన కార్య క్రమాలు, వనభోజనాలతో పండుగ వాతావరణం



నెల్కొంది. మిషన్ కాకతీయ ద్వారా బాగుపడ్డ చెరువు వద్ద బతుకమ్మ ఆడి ఆ చెరువు నీటిలో నిమర్జన చేశారు. ఆటపాటలతో ఊరూరా చెరువు కార్యక్రమం సందడిగా సాగింది. దొనబండలో ఎమ్మెల్యే దివాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చెరువు కట్టపై ఏర్పాటు చేసిన వనభో జనాలను గ్రామస్థులకు స్వయంగా వడ్డిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో సిఎం కేసిఆర్ దూర దృష్టితో భూగర్భ జలాల వృద్ధిలో గణనీయంగా మార్పులు చోటు చేసుకొని నీటి మట్టం పెరిగిందన్నారు. మిషన్ కాకతీయ పథకాన్ని కాపీ కొట్టిన కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం కారణంగా దేశంలో చెరువులు బాగుపడ్డలేదని విమర్శించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలతశ్రీనివాస్, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి రవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాధవరావు జీవన్ రావు, యూత్ అధ్యక్షులు దొమ్మటి బాపు, ఉపాధ్యక్షులు అలిశెట్టి కోటి, ఉపాధి హామీ ఏపీవో మల్లయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సందెల వెంకటేష్, జెడ్పీ కోఆప్షన్ నయీమ్ పాషా, ఎంపీపీ కో ఆప్షన్ ఎండి రఫీక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లస్మయ్య, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితోనే నిర్మల్ పట్టణ అభివృద్ధి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కృషితోనే నిర్మల్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ఇటీవల నిర్మల్ జిల్లా కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిర్మల్ సమీకృత కలెక్టరేట్ భవన సముదా యాన్ని, పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా నిర్మల్ పట్టణానికి నిధులు మంజూరు చేసిన ఘతన రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికే దక్కు తుందని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితోనే నిర్మల్ పట్టణం అన్నిరంగాల అభివృద్ధికి నోచు కుంటుందని తెలిపారు. గురువారం రోజు పుర పాలక సంఘం కార్యాలయం ఛాంబర్‌లో బర్ నందు మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, గ్రంథాలయ



చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్, పురపాలక సంఘం పాలకవర్గం సభ్యులు మంత్రిని మర్యాద పూర్వ కంగా గజమాలతో ఘనంగా సన్మా నించారు. రానున్న రోజుల్లో పట్టణ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు.

# ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

**-బతుకమ్మలు ఆడిన గ్రామస్తులు**

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని పిప్పల్‌ధరి గ్రామంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు బతుకమ్మ ఆటపాటలతో డోలు సన్నాయి, డీజేల మధ్య నృత్యాలు చేశారు. అనంతరం వన భోజనాలు మాదిరిగా ఏర్పాటు చేసిన భోజనాలను గ్రామస్తులందరూ ఏకమై భుజిస్తూ తమ ఆనందాలను పంచుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు పిప్పల్‌ధరి గ్రామ సర్పంచ్ బందారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ తుల శ్రీనివాస్, పీఎసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్ అధికారులు ఏపీఓ జుగ్నుక్ రావ్, పంచాయతీ సెక్రటరీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

**వడూర్ గ్రామంలో...**

నేరడిగొండ, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని వడూర్ గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బతుకమ్మలు, బోనాలతో ఆడపడుచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఉత్స వాలను ఘనంగా నిర్వహిచారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, గ్రామ సర్పంచ్ గాదె సమత, నేరడిగొండ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, పశువైద్యాధికారి సుశీల్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ

నేరడిగొండ, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల, ఇంటర్ కాలేజ్ ఖాళీగా ఉన్నాయి. సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 6వ తరగతిలో 40సీట్లు, 7వ తరగతిలో 6, 8వ తరగతిలో 2 సీట్లు, ఇంగ్లీష్ మీడియం ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఇంటర్ బైపీసీ 40 సీట్లు, ఎంపీసీ 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఎస్ఓ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని గురువారం రాజూరా గ్రామంలో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ అనిల్ జాదవ్ హాజరై మాట్లాడారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పునరుద్ధరణతో చెరువుల కింద ఆయకట్టుకు సాగునీరు సమృద్ధిగా లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనుసా వసంత్రాప్, సైదారామ్, సంధ్య, ఐకేపీ సీసీ విజయ, డైరెక్టర్ రాంచందర్, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, గణేష్, కాశీరాం, శివాజీ, మాజీ ఎంపీపీ గణేష్ పాల్గొన్నారు.

## సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి బి.శేషాద్రి**

మంచిర్యాల, ప్రభాతవార్త: దివ్యాంగ ధృవీకరణ పత్రం పొందుటకు అర్హత గల దివానయంగులు సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి బి.శేషాద్రి ఒకన ప్రకటనలో తెలిపారు. అర్హత గల వారు మీ-సేవ స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించి సదరం సర్టిఫికెట్ కాలపరిమితి పూర్తి అయిన వారు పునఃరుద్ధరణ నూతన సిక్టిఫికెట్ పొందాలని తెలిపారు. ఈ నెల 14న శారీరక వికలాంగులు-ఆర్థో(50), కంటి చూపు సమస్య(30), 22న మూగ చెవుడు(50), మానసిక వికలాంగులు(50)లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అర్హత గల దివ్యాంగులు సకాలంలో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో గురువారం రోజు బీజేపీ నాయకులు నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్‌లు మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను ప్రతీ సంవత్సరం పెంచుకుంటూ పోతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో పండించే వరి, మొక్కజొన్న, పత్తి, మిరప, మినుము, కందులు తదితర పంటలకు గిట్టుబాటు ధరలను పెంచుతూ రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు నరేంద్ర మోడీ రైతుపక్షపాతిగా ఉన్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు వ్యతిరేకంగా ముద్ర వేసుకోవడం జరిగిందని, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రోడ్లమీదనే కుప్పలు కుప్పలుగా రోజులతరబడి ఉండడంతో వర్షాలకు కొట్టుకుపోవడం జరుగుతుందన్నారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే కొనుగోలుచేసి వారికి మద్దతు ధరను రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్‌గా ప్రకటించి రైతులను ఆదుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దళితమోరానచ జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ముత్యంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి లింగారెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రజిని వైద్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పొన్నం నారాయణగౌడ్, సీనియర్ నాయకులు అంజుకుమార్‌రెడ్డి, రచ్చ మల్లేష్ పాల్గొన్నారు.

## రూ.2 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

నిర్మల్, ప్రభాతవార్త :

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషి, సహకారంతో నిర్మల్ పట్టణం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి డాక్టర్స్ లేన్, గాజుల్‌పేట్ వరకు



చేపట్టిన ఫుట్‌పాత్ అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం మున్సిపల్ చైర్మెన్ డాక్టర్‌లేన్స్ లో పర్యటించి పనులను పర్యవేక్షించారు. జరుగుతున్న ఫుట్‌పాత్ అభివృద్ధి పనులను పరిశీలించారు. సంబంధిత అధికారులకు, ఫుట్‌పాత్ నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఈ హరిభూషణ్, కాంట్రాక్టర్ సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఇన్‌చార్జి పీఓకు వినతి

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి అన్ని శాఖలలో ఉన్న పనులను పూర్తి చేయాలని గురువారం ఆదివాసీ నాయకులు ఐటీడీఏ ప్రాజెక్టు ఇన్‌చార్జి అధికారి పి. వరుణ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఏజెన్సీ ఆదివాసీ యూత్ ఫోరం అధ్యక్షుడు గెడం నిరంజన్, ఏకాశీరాం పటేల్, తుకారాం, ఏ విజయ్‌పటేల్ ఉన్నారు.

## ఘనంగా చెరువుల పండుగ కార్యక్రమం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డొంగర్‌గావ్ గ్రామ పంచాయతీలో గురువారం చెరువు పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్పెషల్ ఆఫీసర్ లతభారతిలతో స్థానిక గ్రామ సర్పంచ్, వార్డుమెంబర్లు, పంచాయతీ కార్యదర్శిలతో కలిసి చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ చెరువుగట్టు మీద వెళ్లి చెరువు పండుగ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ రాథోడ్ రాంచందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పెందూర్ బాదు, పంచాయతీ కార్యదర్శి జాదవ్ హితేష్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ జాదవ్ ప్రకాష్, జాదవ్ ధనరాజ్, గ్రామస్తులు బండు, అర్క సెడ్మ్మ, లింబరావు, భీంరావు, లింబాజీ పాల్గొన్నారు.

## జాతీయ మహిళా కమిషన్‌కు ఆధారాలు సమర్పించిన షెజల్

### -జాతీయ మహిళా కమిషన్ దుర్గం చిన్నయ్యను అరెస్టు చేయాలని 15 రోజుల్లో పూర్తిగా నివేదిక సమర్పించాలని ఆదేశించింది

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ఆరిజన్ డైరీ వ్యవహారంలో తనను బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వేధింపులకు గురి చేస్తున్నాడని,ఆవేదనతో ఇదివరకే సూసైడ్ నోట్ రాసి, ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన విషయం విధితమే. ఆ సంస్థ నిర్వహకురాలు షెజల్ తన వద్ద ఉన్న ఆధారాలతో ఢిల్లీలోని జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖాశర్మను కలిశారు. ఎమ్మెల్యే తనను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేశారని షెజల్ ఆరోపిస్తు, ఈ మేరకు తాను ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించిన షెజల్ జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. కమిషన్ చైర్‌పర్సన్ రేఖాశర్మ గురువారం అపాయింట్‌మెంట్ ఇవ్వడంతో గురువారం వెళ్లి ఆమెకు తన వద్ద ఉన్న ఆధారాలు సమర్పించారు. కాగా సెజల్ విడుదల చేస్తున్న వీడియోలతో పాటు తాజాగా రెండు రోజుల కిందట మరో వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో బిజినెస్ పేరుతో పిలిచి మందు పార్టీ ఏర్పాటు చేశారని ఆ వీడియోలో తెలిపింది. ఎమ్మెల్యే క్వార్టర్లలో 404 నంబర్లో సిట్టింగ్ ఏర్పాటు చేశారని స్పష్టం చేసింది. తన వద్ద ఉన్న కొన్ని ఆధారాలు పోలీసులు డిలిట్ చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ఐనప్పటికి తన వద్ద మరిన్ని ఆధారాలు ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని జాతీయ మహిళా కమిషన్‌ను కలిసిన షెజల్ తన వద్ద ఉన్న వాటిని అందచేసింది. స్పందించిన మహిళా కమిషన్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యని అరెస్ట్ చేయాలని, 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని తెలంగాణ డిజిపిని ఆదేశించడం జరిగింది. పర్యవసనం ఏమవుతుందో వేచి చూడాల్సిందే.

## గర్జన సభను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కొత్తగూడెంలో ఈ నెల 11న జరిగే సిపిఐ ప్రజా గర్జన సభను జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ కోరారు. గురువారం స్థానిక మార్కండేయకాలనీలో 26వ డివిజన్ సిపిఐ సమావేశం మడికొండ ఓదెమ్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్యలతో కలిసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కులాల పేరుతో మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చులు పెడుతూ విభజిస్తున్నారని, నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. అలాగే 26వ డివిజన్‌లో వీధులకు రోడ్లు నెంబర్లు ఇవ్వాలని, పెద్ద కాలువ నిర్మాణపు పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఎం.రేణుక, రాజమ్మ, దుర్గమ్మ, మడికొండ నర్సయ్య, బ్రహ్మం, శోభారాణి, లక్ష్మి, సరోజ, సీతా లక్ష్మి తదితరులున్నారు.

## ముగిసిన బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశంను బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వొడిసెల అర్జున్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ నాయకులు మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యువమోర్చా కీలక పాత్ర వహించి కాషాయ జెండాను ఎగురవేయాలని సూచించారు. అలాగూ యువమోర్చా అధ్యక్షులు వొడిసెల అర్జున్ మాట్లాడుతూ రాష్ట్రశాఖ పిలుపు మేరకు నిర్వహిస్తున్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాల గురించి వివరించి ఆయా కార్యక్రమాలకు జిల్లా ఇంచార్జిలను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా నియోజకవర్గంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించి, ప్రధాని నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాలలో సాధించిన సంక్షేమ పథకాల గురించి ప్రతీ ఒక్కరికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంధర్, జిల్లా ఉపాధ్యక్షులు సందుపట్ల శ్రావణ్, విఠల్, గిల్లి విజయ్, నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ కొండాజి శ్రావణ్, జిల్లా బీజేవైఎం ఐటి, సోషల్ మీడియా కన్వీనర్ రాథోడ్ సందీప్, ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ ముల్లవరపు అనీల్, వివిధ మండల అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన టీమ్ జనని

కడెం, ప్రభాతవార్త :



చిట్యాల గ్రామపంచాయతీ పరిధిలోని గోండుగూడెంకు చెందిన నిరుపేద గిరిజన అమ్మాయికి రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి పెళ్లి కూతురును ఆశీర్వదించారు. ఈసందర్భంగా టీమ్ జననీ అధ్యక్షులు తోట సుమిత్ రామ్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేద అన్న భావనతో ఎవరు ఆత్మస్థైర్యం కోల్పోకూడదు అనే లక్ష్యంతో ఇలాంటి వారికి తమవంతు సహకారం అందించి ఆత్మస్థైర్యం నింపాలని అన్నారు. నిరుపేద అమ్మాయిలను టీమ్ జననీ సోదరీ మనుమలుగా భావించి సహాయం అందించడంలో టీమ్ జననీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసులు టీమ్ జననీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ జననీ సభ్యులు తోట సత్యం, న్యాయవాది వెంకట్ మహేంద్ర, దశరథ్, నిఖిల్, స్థానిక నాయకులు ఆత్రం మధు, గూడెం సభ్యులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా మూడవరోజు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళ, బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, సర్పంచి చిలుక అంజిబాబు, ఎంపిడివో రవీందర్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు అనిల్‌రావు, నక్క బాబు, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడితే ఇబ్బందులు తప్పవు

తొర్రూరు రూరల్, జూన్8, ప్రభాతవార్త

అవినీతికి పాల్పడిన ఏ అధికారికైనా ఏదో ఒకరోజు గుణపాఠం తప్పదని కార్మిక సంఘాల నేతలు కొత్తపల్లి రవి, పెరుమాండ్ల బాబుగౌడ్, కంచ వెంకన్న, గట్టు శ్రీమన్నారాయణలు అన్నారు. గురువారం లేబర్ ఆఫీసర్ అవినీతిలో అరెస్ట్ అయిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ.. గత 8సంవత్సరాల నుండి లేబర్‌శాఖను భ్రష్టుపట్టిస్తుందని అన్నారు. అనేకసార్లు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినా కార్మికశాఖలో చలనం లేదన్నారు. అవినీతికిపాల్పడుతున్న సుమతికి ఇలాంటి పనిష్మెంట్ జరుగాల్సిందేనని అన్నారు.